ప్రకాశం జిల్లా తేది:17.02.2025

**మహిళల భద్రతకు అత్యధిక ప్రాముఖ్యతనిస్తూ, మహిళల సమస్యల పట్ల వేగంగా స్పందించాలి - ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్, ఐ.పి.యస్., గారు**

**పోలీస్ స్టేషన్లకు వచ్చే మహిళా పిర్యాదుదారుల పట్ల పాటించవలసిన ప్రవర్తన, ఫిర్యాదుల స్వీకరణ, వాటి సత్వర పరిష్కారంపై మహిళా పోలీస్ సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ గారు**

మహిళలు/పిల్లలు భద్రతను మరింత బలోపేతం చేయటమే లక్ష్యంగా సోమవారం జిల్లాలోని మహిళా ఎస్సైలు మరియు సిబ్బందితో జిల్లా ఎస్పీ గారు పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి పోలీస్ స్టేషన్లకు వచ్చే మహిళా పిర్యాదుదారుల పట్ల పాటించవలసిన ప్రవర్తన, ఫిర్యాదుల స్వీకరణ, వాటి సత్వర పరిష్కారం తదితర అంశాలపై పలు సూచనలు తెలియచేసారు.

ముఖ్యంగా ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్లో ఉమెన్ హెల్ప్ డెస్క్ (మహిళా సహాయక కేంద్రం) వద్ద హెడ్ కానిస్టేబుల్/మహిళా కానిస్టేబుల్ ఉండాలని, ఫిర్యాదు చేయటానికి వచ్చే మహిళల పట్ల పోలీసులు గౌరవంగా, మర్యాదగా మాట్లాడాలని, స్నేహపూర్వకంగా ఎలా వ్యవహరించాలో జిల్లా ఎస్పీ గారు సిబ్బందికి సూచించారు. మహిళలను గౌరవంగా సంభోధించే వాతావరణం కల్పించాలని, తద్వారా మహిళలు తమ సమస్యను నిర్భయంగా, ధైర్యంగా చెప్పడానికి అవకాశం ఉంటుందని, వారు చెప్పే వివిధ రకాల సమస్యలను సావధానంగా విని, వాటిని వెంటనే పై అధికారులకు తెలియచేయాలని, మహిళలపై జరిగే నేరాలను అత్యంత ప్రాధాన్యతగా పరిగణించాలని, వారి ఫిర్యాదులను త్వరితగతిన విచారించి తగిన సాక్ష్యాలు సేకరించాలని, వారి ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించి న్యాయం జరిగేలా చూడాలన్నారు. మహిళల భద్రతే మన లక్ష్యమని, వారి భద్రతకు అనుగుణంగా పోలీసు సిబ్బంది పని చేయాలన్నారు. బాధితులకు అండగా నిలిచి అవసరమైన అన్ని సేవలు అందించాలన్నారు. "సఖి వన్ స్టాప్ సెంటర్" లో పోలీసు, వైద్య, న్యాయ, మహిళా శిశు సంక్షేమ విభాగాలకు చెందిన సిబ్బంది ఉంటారని, అక్కడ మహిళలకు ఎటువంటి సహాయం కావాలన్నా సంప్రదించవచ్చునన్నారు. సహాయం కొరకు వచ్చిన బాధిత మహిళలు ఉండేందుకు అన్ని సదుపాయాలు ఉంటాయన్నారు.

**ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డిసిఆర్బి సిఐ దేవ ప్రభాకర్, టౌన్ మహిళా ఎస్సైలు, రజియా సుల్తాన్, అనిత,సువర్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.**






